https://siddipettimes.com

# సిద్దిపేట టైమ్స్

తెలుగు దినపత్రిక

సంపుటి - 01 | సంచిక - 309 | తెలంగాణ | సోమవారం | తేదీ: 28.04.2024 | ఎడిటర్ : మదూరి శ్రీరామ్ | పేజీలు 6 | వెల రూ.3

## సీజీజీ వైస్ చైర్మన్‌గా గోయల్

**భారీగా ఐఏఎస్‌ల బదిలీ**

**20మందికి ఒకేసారి స్థానచలనం**

**సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు**



హైదరాబాద్, ఏప్రిల్ 27
రాష్ట్ర ప్రభుత్వం భారీగా ఐఏఎస్ అధికారులను బదిలీ చేసింది. ఒకేసారి 20మంది సీనియర్ ఐఏఎస్‌లకు స్థానచలనం కల్పించింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఆదివారం ఉత్తర్వులు జారీచేశారు.

## ఉగ్రదాడి దోషులను వదిలిపెట్టం

### మన్ కీ బాత్' లో నరేంద్ర మోదీ



పహల్గామ్ ఉగ్రదాడిపై ప్రధాని మోదీ తీవ్ర స్పందన

దాడికి పాల్పడిన వారికి, కుట్రదారులకు కఠిన శిక్ష తప్పదని హెచ్చరిక

బాధితుల కు తప్పక న్యాయం చేస్తామని హామీ

కశ్మీర్‌లో అభివృద్ధిని చూసి శత్రువులు కుట్ర పన్నారు

ఉగ్రవాదంపై పోరులో దేశ ఐక్యతే కీలకమని మోదీ ఉద్ఘాటన

2లో

## లిక్కర్ స్కాం వెనక బిగ్ బాస్ ఎవరు ?



2లో

## అప్పుడూ.. ఇప్పుడూ తెలంగాణకు

# విలన్ కాంగ్రెస్సే..!

### రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం



- కాంగ్రెస్ పాలన చూస్తుంటే బాధేస్తోంది..
- మంచిగున్న రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నారు
- నంబర్-1 నుంచి 14వ స్థానానికి దిగజార్చారు..
- అంతటా కరెంటు కోతలు.. సాగునీరు లేదు
- తెలంగాణ రైతాంగం మళ్లీ దోపిడీకి గురవుతోంది
- అప్పుడూ.. ఇప్పుడూ తెలంగాణకు నం.1 విలన్ కాంగ్రెస్సే
- భూముల అమ్మకం తప్పుకాదు.. అవసరమైతేనే అమ్మాలి
- 11 ఏళ్లలో రాష్ట్రానికి బీజేపీ 11రూపాయలైనా ఇచ్చిందా?
- కేంద్ర ప్రభుత్వం 'ఆపరేషన్ కగార్'ను వెంటనే ఆపాలి
- సర్కార్‌ను మేమెందుకు పడగొడ్తం.. ప్రజలే చూసుకుంటరు
- రాష్ట్రంలో మళ్లీ బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తెచ్చుకుందాం

ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్

6

## తెలంగాణ నూతన సీఎస్ గా కె.రామకృష్ణారావు

- ప్రస్తుత సీఎస్ శాంతికుమారి పదవీకాలం ఏప్రిల్ 30తో ముగింపు
- ముందుగానే నూతన సీఎస్ నియామక ప్రక్రియ పూర్తి చేసిన తెలంగాణ సర్కారు
- కె.రామకృష్ణారావు 1991 బ్యాచ్ ఐఏఎస్ అధికారి



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్)గా సీనియర్ ఐఏఎస్ అధికారి కె.రామకృష్ణారావు నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఆదివారం అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. రాష్ట్ర పరిపాలనలో అత్యంత కీలకమైన సీఎస్ పదవికి రామకృష్ణారావును ఎంపిక చేస్తూ నిర్ణయం తీసుకుంది.ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి మిగతాది 2లో...

## విధ్వంసం నుంచి వికాసం వైపు



- అమరావతి రాష్ట్ర ఆత్మగౌరవం
- కుట్రలతో ప్రజా రాజధాని స్వప్నాన్ని చెరిపేయలేరు
- మే 2 రాష్ట్ర చరిత్రలోనే గొప్ప మలుపు కానుంది
- అమరావతి సంపద సృష్టి కేంద్రంగా మారుతుంది
- అన్ని వర్గాలకూ ఉపాధి, ఉద్యోగావకాశాలు కల్పిస్తుంది

### 'నా రాజధాని అమరావతి' అని ప్రతి పౌరుడూ చెప్పుకోవాలి: సీఎం చంద్రబాబు

### ప్రధాని సభ ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష

**అమరావతి,**
నిన్నటి విధ్వంసం నుంచి రేపటి వికాసం వైపు రాజధాని ప్రయాణం సాగనుందని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. మే 2న ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా రాజధాని అమరావతి పనులు పునఃప్రారంభ కార్యక్రమంపై చంద్రబాబు ఉండవల్లిలోని తన నివాసంలో మంత్రులు, ఉన్నతాధికారులతో ఆదివారం సమీక్ష నిర్వహించారు. బహిరంగ సభ, భద్రతా ఏర్పాట్లపై ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి తెలియజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..



మిగతా 2లో

## కేసీఆర్ మనసు విషంతో నిండింది

### ఎల్కతుర్తిలో కేసీఆర్ ప్రసంగంపై కాంగ్రెస్ మంత్రుల ఫైర్

మంత్రులు పొంగులేటి, సీతక్క జూపల్లి, పొన్నం తీవ్ర విమర్శలు

కేసీఆర్ మనసు విషంతో నిండిందని, కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరించారన్న పొంగులేటి

రాష్ట్ర అప్పులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వమే కారణమని ఆరోపణ

అధికారం పోయిన అక్కసుతోనే కేసీఆర్ విమర్శలు చేస్తున్నారన్న మంత్రి సీతక్క

కేసీఆర్‌లో ఇంకా గర్వం తగ్గలేదన్న జూపల్లి



## రాయపోల్ లో భక్త మార్కండేయ ప్రతిష్ట ఉత్సవాలు ప్రారంభం

3

https://siddipettimes.com
సిద్దిపేట టైమ్స్
తెలుగు దినపత్రిక
సోమవారం హైదరాబాద్
28.04.2024
http://siddipettimes.com


## టిప్పర్‌తో ఢీకొట్టి కొడవళ్లతో నరికి

(మొదటి పేజీ తరువాయి)

కర్నూలు జిల్లా చిప్పగిరికి చెందిన ఆయన.. ఆదివారం ఉదయం తన కుమారుడు వినోద్‌కుమార్, సమీప బంధువు గోవిందుతో కలిసి గుంతకల్లుకు వచ్చారు. అనంతరం వారు మధ్యాహ్నం ఇన్నోవా వాహనంలో చిప్పగిరికి బయల్దేరారు. గుంతకల్లు-ఆలూరు రహదారిలో పట్టణ శివారులోని రైలు వంతెన సమీపాన స్పీడ్ బ్రేకర్ వద్ద ఇన్నోవాను ఆగంతకులు టిప్పర్‌తో ఎదురుగా వచ్చి ఢీకొట్టారు.ఆ వెంటనే లక్ష్మీనారాయణను బయటకు లాగి, వేటకొడవళ్లతో ఆయన తల, వీపు మీద నరికారు. తర్వాత కారులో పరారయ్యారు. లక్ష్మీనారాయణ వాహనం ముందుభాగం నుజ్జునుజ్జయింది. స్థానికులు వెంటనే ఆయన్ను, వినోద్‌కుమార్, గోవిందును గుంతకల్లు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు పరీక్షించి లక్ష్మీనారాయణ అప్పటికే చనిపోయినట్లు నిర్ధారించారు. గాయపడిన వినోద్‌కుమార్, గోవిందు మాట్లాడుతూ.. తమ వాహనాన్ని టిప్పర్‌తో ఢీకొట్టి దాదాపు 8 మంది కొడవళ్లతో లక్ష్మీనారాయణను విచక్షణరహితంగా నరికారని తెలిపారు. డీఎస్పీ శ్రీనివాస్, సీఐలు మనోహర్, మస్తాన్ హత్యాస్థలాన్ని పరిశీలించారు. లక్ష్మీనారాయణ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు గుంతకల్లు వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు. కాగా.. లక్ష్మీనారాయణకు భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. ఆయన 2006లో టీడీపీ నాయకుడు, కర్నూలు జిల్లా సహకార బ్యాంకు మాజీ చైర్మన్ వైకుంఠం శ్రీరాములు, ఆయన భార్య శకుంతల హత్య కేసులో నిందితుడి(ఏ-7)గా ఉన్నారు. ఈ కేసును న్యాయస్థానం కొట్టివేసింది

## తెలంగాణ నూతన సీఎస్ గా కె.రామకృష్ణారావు

(మొదటి పేజీ తరువాయి)

ఈ నెల 30వ తేదీన పదవీ విరమణ చేయనున్నారు. ఆమె పదవీ కాలం ముగియనున్న నేపథ్యంలో, తెలంగాణ ప్రభుత్వం ముందుగానే కొత్త సీఎస్ నియామక ప్రక్రియను పూర్తి చేసింది. శాంతి కుమారి స్థానంలో కె.రామకృష్ణారావు బాధ్యతలు చేపట్టనున్నారు.

1991 బ్యాచ్‌కు చెందిన ఐఏఎస్ అధికారి అయిన రామకృష్ణారావు, ప్రస్తుతం రాష్ట్ర ఆర్థిక శాఖ ప్రత్యేక ముఖ్య కార్యదర్శిగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. సుదీర్ఘ పాలనా అనుభవం కలిగిన ఆయన, గతంలో పలు ముఖ్యమైన శాఖల్లో పనిచేశారు. ఆర్థిక శాఖలో ఆయన సేవలను గుర్తించిన ప్రభుత్వం, ఇప్పుడు అత్యున్నత పరిపాలనా పదవి అయిన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి బాధ్యతలను అప్పగించింది. త్వరలోనే ఆయన నూతన పదవిలో బాధ్యతలు స్వీకరించనున్నారు.

## కేసీఆర్ మనసు విషంతో నిండింది

### ఎల్కతుర్తిలో కేసీఆర్ ప్రసంగంపై కాంగ్రెస్ మంత్రుల ఫైర్



బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పార్టీ రజతోత్సవ సభలో చేసిన ప్రసంగంపై రాష్ట్ర మంత్రులు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కేసీఆర్ మనసంతా విషంతో నిండిపోయిందని, ఆయన ప్రసంగంలో కాంగ్రెస్‌ను విలన్‌గా చూపించడం తప్ప మరేమీ లేదని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి ఘాటుగా విమర్శించారు. మంత్రులు సీతక్క, జూపల్లి కృష్ణారావు, పొన్నం ప్రభాకర్‌లతో కలిసి పొంగులేటి నేడు హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ తీరును తీవ్రంగా తప్పుబట్టారు.కేసీఆర్ ప్రసంగంలో మంచి సలహాలు, సూచనలు ఉంటాయని ఆశించామని, కానీ కడుపంతా విషం నింపుకొని మాట్లాడటం బాధ కలిగించిందని పొంగులేటి అన్నారు. "తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్‌ను విలన్‌గా చిత్రీకరిస్తారా? రెండుసార్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని ఎలా కొల్లగొట్టారో ప్రజలు గమనించారు. గత సీఎం పాలన వల్లే ధనిక రాష్ట్రం అప్పుల పాలైంది. అయినా మేము ప్రజలకు సంక్షేమం అందిస్తున్నాం" అని ఆయన తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక జరిగిన ఐదారు అసెంబ్లీ సమావేశాలకు కేసీఆర్ కేవలం రెండుసార్లే హాజరయ్యారని, అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి కూడా వెళ్లలేదని విమర్శించారు. "కేసీఆర్ దొరలా పరిపాలిస్తే, మా ప్రభుత్వం ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రజలకు అందుబాటులో ఉంది. కాంగ్రెస్ అందిస్తున్న మంచి పాలనను తట్టుకోలేకే కేసీఆర్ విషం కక్కుతున్నారు" అని పొంగులేటి మండిపడ్డారు.గతంలో వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్, తానే 150 ఎకరాల్లో వరి పండించారని, ఆయన మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లున్నాయని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు రూ.82 వేల కోట్లు బకాయిలు పెట్టిందని, సర్పంచులకు తమ ప్రభుత్వం బకాయిలు పెట్టిందని కేసీఆర్ అనడం హాస్యాస్పదమని, తమ ప్రభుత్వం వచ్చాక ఇంకా సర్పంచ్ ఎన్నికలే జరగలేదని, వారు ఒక్క రూపాయి పని కూడా చేయలేదని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ సభకు ఆటంకాలు సృష్టించామన్న ఆరోపణలను ఖండించారు. తాము అడ్డుకుంటే సభ జరిగేదా అని ప్రశ్నించారు. యూనివర్సిటీ ఆస్తులు అమ్ముతున్నామన్న ఆరోపణల్లో నిజం లేదని, ధరణి పోర్టల్ లో జరిగిన కుంభకోణాల గురించి, ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం గురించి కేసీఆర్ ఎందుకు మాట్లాడలేదని నిలదీశారు. కాళేశ్వరం ప్రాజెక్టు విఫలమైందని జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ నివేదిక ఇచ్చినా దాని గురించి ప్రస్తావించకపోవడం విడ్డూరమన్నారు. ఏ అంశంపైనైనా అసెంబ్లీలో చర్చకు సిద్ధమని, కేసీఆర్ తేదీ చెప్పాలని సవాల్ విసిరారు. భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని బీసీ నేతకు ఇవ్వాలని, దళితుడికి కనీసం ప్రతిపక్ష నేత హోదా అయినా ఇవ్వలేదని విమర్శించారు. కేసీఆర్ పగటి కలలు కంటున్నారని, మళ్లీ సీఎం అవుతాననే భ్రమలో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారని పొంగులేటి అన్నారు.ప్రజలు ఓడించినా కేసీఆర్‌లో గర్వం ఇంకా తగ్గలేదని ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యానించారు. పార్టీ వేదికపై కేసీఆర్ తప్ప మరెవరూ మాట్లాడకపోవడం ఆయన నిరంకుశత్వానికి నిదర్శనమన్నారు. భారాస నేతలు నిజాయితీపరులైతే పార్టీ ఖాతాలో వేల కోట్లు ఎలా ఉన్నాయని ప్రశ్నించారు. కేసీఆర్ అవకాశవాదిలా మాట్లాడారని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ విమర్శించారు. సోనియా గాంధీ వల్లే తెలంగాణ వచ్చిందని గతంలో అన్న కేసీఆర్, ఇవాళ ఆమెను విలన్‌గా చిత్రీకరించడం అవకాశవాదమని అన్నారు.అధికారం పోయిందనే అక్కసుతోనే కేసీఆర్ మాట్లాడుతున్నారని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క విమర్శించారు. అధికారం పోయాక కుటుంబంలో వస్తున్న చీలికలపైనే కేసీఆర్ బాధపడుతున్నారు తప్ప ప్రజల గురించి కాదని అన్నారు. తమ ప్రభుత్వం 15 నెలల్లో 59 వేల ఉద్యోగాలు ఇచ్చిందని గుర్తు చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే అవమానిస్తున్నారని, గతంలో పోలీసు వ్యవస్థను కేసీఆర్ అంత దారుణంగా ఎవరూ వాడుకోలేదని ఆరోపించారు.

## విధ్వంసం నుంచి వికాసం వైపు

(మొదటి పేజీ తరువాయి)

గత ప్రభుత్వం అమరావతిని దెబ్బతీయాలని అనేక కుట్రలు, దాడులు చేసిందని.. అయితే అన్ని ప్రాంతాలు, అన్ని వర్గాల ప్రజల అభిలాష మేరకు ప్రారంభమైన అమరావతి అనేక సవాళ్లను, కష్టాలను ఎదుర్కొని నిలబడిందని అన్నారు. ప్రధాని చేతుల మీదుగా అమరావతి పనులు మళ్లీ ప్రారంభమవుతున్నాయని, ఆ రోజు రాష్ట్ర చరిత్రలో గొప్ప మలుపు కానుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన 10 నెలల్లో గత ప్రభుత్వం కారణంగా తలెత్తిన అన్ని సవాళ్లను పరిష్కరించి, నిలిచిపోయిన రాజధాని పనులను మళ్లీ పట్టాలెక్కిస్తున్నామని తెలిపారు. అమరావతి అనేది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆత్మగౌరవం, ఆకాంక్ష, సెంటిమెంట్ అని.. దీన్ని ఎవరూ దెబ్బతీయలేరని సీఎం అన్నారు. అమరావతి సంపద సృష్టి కేంద్రంగా.. అన్ని వర్గాల ప్రజలకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించే ప్రాంతంగా మారుతుందన్నారు.

కుట్రలకు, కుతంత్రాలకు ప్రజారాజధాని బలికాబోదని, ఆంధ్రుల రాజధాని స్వప్నాన్ని ఎవరూ చెరిపివేయలేరని సీఎం స్పష్టం చేశారు. ఈ విషయాన్ని దేశమంతా గుర్తించేలా రాజధాని పనులను స్వయంగా ప్రధాని చేతుల మీదుగా పునఃప్రారంభిస్తున్నామని సీఎం తెలిపారు. ఈ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా.. వేడుకగా నిర్వహించాలని, రాష్ట్రంలో ప్రతి పౌరుడు 'నాది ఆంధ్రప్రదేశ్.. నా రాజధాని అమరావతి' అని చెప్పుకొనేలా అమరావతి నిర్మాణం జరుగుతుందని అన్నారు. ప్రధాని కూడా రాజధాని నిర్మాణంపై ఆసక్తితో ఉన్నారని, మొన్న జరిగిన ఢిల్లీ భేటీలో పలు సూచనలు చేశారని సీఎం పేర్కొన్నారు.

**ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ఏర్పాట్లు**

ప్రధాని సభ ఏర్పాట్లపై అధికారులకు సీఎం పలు సూచనలు చేశారు. వివిధ జిల్లాల నుంచి వచ్చే ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చూడాలని, ఎండల తీవ్రత దృష్ట్యా దూర ప్రాంతాల నుంచి సభకు వచ్చే వారికి తాగునీరు, ఆహారం అందించాలని సీఎం సూచించారు. భద్రతాపరంగా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలన్నారు. ముఖ్యంగా రాజధాని గ్రామాల ప్రజలకు ఈ కార్యక్రమంలో ఎక్కువ భాగస్వామ్యం ఉంటుందని, వారంతా సభకు రావాలని భావిస్తారని, వారికి ఇబ్బందులు కలుగకుండా చూడాలన్నారు. సమీక్షలో మంత్రులు పయ్యావుల కేశవ్, అనగాని సత్యప్రసాద్, కొల్లు రవీంద్ర, సత్యకుమార్ యాదవ్, నారాయణ, నాదెండ్ల మనోహర్, సీఆర్డీయే కమిషనర్ కన్నబాబు, డీజీపీ హరీషకుమార్ గుప్తా, గుంటూరు కలెక్టర్ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**15 నిమిషాలు రోడ్డు షో.. గంట పాటు సభ**

ప్రధాని నరేంద్ర మోదీ అమరావతి పర్యటన షెడ్యూల్‌ను అధికారులు విడుదల చేశారు. 2వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు ప్రధాని గన్నవరం విమానాశ్రయానికి చేరుకుంటారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో 3.30 గంటలకు అమరావతిలో ఏర్పాటుచేసిన హెలీప్యాడ్‌కు చేరుకుంటారు. అక్కడి నుంచి ప్రధాన వేదిక వరకు 1.2 కి.మీ. రోడ్డు షోలో పాల్గొంటారు. ఈ రోడ్డు షో 15 నిమిషాలపాటు సాగుతుంది. ఆ తర్వాత అమరావతి విశేషాలతో ఏర్పాటు చేసిన పెవిలియన్‌ను సందర్శిస్తారు. సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు బహిరంగ సభ జరగనుంది. ఈ పర్యటనలో ప్రధాని సుమారు రూ.లక్ష కోట్ల విలువైన రాజధాని పనులకు శంకుస్థాపన చేస్తారు. 5.10 గంటలకు బయలుదేరి గన్నవరం చేరుకుని అక్కడి నుంచి ఢిల్లీ వెళ్తారు. కాగా, బహిరంగ సభ వద్ద మూడు వేదికలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒక వేదికపై ప్రధానితోసహా సీఎం, డిప్యూటీ సీఎంతోపాటు మొత్తం 20 మంది ఆశీనులవుతారు. మరో వేదికపై 100 మంది ప్రజాప్రతినిధులు కూర్చునేలా ఏర్పాట్లు చేస్తున్నారు. మరో వేదికపై సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు రాజధానికి భూములు ఇచ్చిన 30 మంది రైతులు కూర్చోనున్నారు

## ఉగ్రదాడి దోషులను వదిలిపెట్టం

### మన్ కీ బాత్' లో నరేంద్ర మోదీ



, ఏప్రిల్ 27,

జమ్మూకశ్మీర్‌లోని పహల్గామ్‌లో అమాయక పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రంగా ఖండించారు. ఈ అమానవీయ చర్యకు పాల్పడిన ఉగ్రవాదులకు, దీని వెనుకున్న కుట్రదారులకు అత్యంత కఠినమైన శిక్ష తప్పదని ఆయన గట్టిగా హెచ్చరించారు. బాధితుల కుటుంబాలకు తప్పకుండా న్యాయం జరుగుతుందని ప్రధాని భరోసా ఇచ్చారు. ఆదివారం తన నెలవారీ రేడియో కార్యక్రమం 'మన్ కీ బాత్' 121వ ఎపిసోడ్‌లో జాతినుద్దేశించి ప్రసంగిస్తూ మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు.ఏప్రిల్ 22న పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ప్రతి భారతీయుడినీ కలచివేసిందని ప్రధాని ఆవేదన వ్యక్తం చేశారు. "ఈరోజు మీతో నా మనసులోని మాట పంచుకుంటున్న వేళ, నా హృదయం తీవ్ర వేదనతో నిండి ఉంది. పహల్గామ్ ఉగ్రదాడి ప్రతి పౌరుడి హృదయాన్ని గాయపరిచింది. బాధితుల కుటుంబాల పట్ల ప్రతి భారతీయుడూ తీవ్ర సానుభూతి వ్యక్తం చేస్తున్నాడు. ఏ రాష్ట్రానికి చెందిన వారైనా, ఏ భాష మాట్లాడే వారైనా, ఈ దాడిలో తమ ఆత్మీయులను కోల్పోయిన వారి బాధను అనుభవిస్తున్నారు" అని మోదీ తెలిపారు.

ఉగ్రవాద దాడి చిత్రాలను చూసిన తర్వాత ప్రతి భారతీయుడు ఆగ్రహంతో రగిలిపోతున్నాడని తాను అర్థం చేసుకోగలనని ప్రధాని అన్నారు. "ఉగ్రవాదాన్ని ప్రోత్సహించే వారి నిరాశకు, పిరికితనానికి పహల్గామ్ దాడి అద్దం పడుతోంది" అని ఆయన పేర్కొన్నారు.

కశ్మీర్‌లో శాంతియుత వాతావరణం నెలకొంటున్న తరుణంలో, పాఠశాలలు, కళాశాలలు తిరిగి కళకళలాడుతున్న వేళ, అభివృద్ధి పనులు ఊపందుకున్న సమయంలో, ప్రజాస్వామ్యం బలపడుతున్నప్పుడు, పర్యాటకుల సంఖ్య రికార్డు స్థాయిలో పెరుగుతున్నప్పుడు, యువతకు కొత్త అవకాశాలు లభిస్తున్నప్పుడు.. దేశ శత్రువులకు, జమ్మూకశ్మీర్ శత్రువులకు ఇదంతా నచ్చలేదని ప్రధాని విమర్శించారు. "కశ్మీర్‌ను మళ్లీ నాశనం చేయాలనే ఉద్దేశ్యంతోనే ఉగ్రవాదులు, వారి యజమానులు ఇంత పెద్ద కుట్ర పన్నారు" అని మోదీ ఆరోపించారు.ఉగ్రవాదంపై జరుగుతున్న ఈ యుద్ధంలో 140 కోట్ల మంది భారతీయుల ఐక్యతే దేశానికి అతిపెద్ద బలమని ప్రధాని నొక్కిచెప్పారు. "ఈ ఐక్యతే ఉగ్రవాదంపై మన నిర్ణయాత్మక పోరాటానికి ఆధారం. ఈ సవాలును ఎదుర్కోవడానికి మన సంకల్పాన్ని మరింత బలోపేతం చేసుకోవాలి. ఒక దేశంగా మనం బలమైన సంకల్ప శక్తిని ప్రదర్శించాలి. ఈ ఉగ్రదాడి తర్వాత యావత్ దేశం ఒకే గొంతుకతో మాట్లాడుతున్న విషయాన్ని నేడు ప్రపంచం గమనిస్తోంది" అని ఆయన అన్నారు.

ఈ దాడి ఘటనపై ప్రపంచవ్యాప్తంగా వస్తున్న సంతాప సందేశాలను ప్రధాని ప్రస్తావించారు. "భారతీయులమైన మనం అనుభవిస్తున్న ఆగ్రహాన్నే యావత్ ప్రపంచం కూడా అనుభవిస్తోంది. ఉగ్రదాడి తర్వాత ప్రపంచవ్యాప్తంగా సంతాప సందేశాలు వెల్లువెత్తుతున్నాయి. ప్రపంచ నాయకుల నుంచి నాకు ఫోన్ కాల్స్, సందేశాలు అందాయి. వారంతా ఈ ఘోరమైన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండించారు. ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సంతాపం తెలిపారు. ఉగ్రవాదంపై మన పోరాటంలో 140 కోట్ల మంది భారతీయులతో యావత్ ప్రపంచం నిలుస్తోంది" అని మోదీ వివరించారు.

"బాధిత కుటుంబాలకు నేను మరోసారి హామీ ఇస్తున్నాను, మీకు న్యాయం జరుగుతుంది. కచ్చితంగా న్యాయం జరుగుతుంది. ఈ దాడికి పాల్పడిన వారు, కుట్రదారులు అత్యంత కఠినమైన ప్రతిస్పందనను ఎదుర్కోవాల్సి ఉంటుంది" అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు.

## షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ భూ కేటాయింపులపై సమగ్ర విచారణ

(మొదటి పేజీ తరువాయి)

షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీకి చెందిన భూములు శేషాచలం వైల్డ్ లైఫ్ రిజర్వ్ ఫారెస్ట్ పరిధిలోకి వస్తాయని వార్తా పత్రికల్లో వచ్చిన కథనాలపై తక్షణమే నివేదిక ఇవ్వాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఆదేశించారు. ఈ మేరకు పీసీసీఎఫ్‌కు ఆదేశాలిస్తూ విచారణ చేసి సత్వరమే నివేదిక అందజేయాలని సూచించారు.

షిర్డిసాయి కంపెనీకి కేటాయించిన భూముల్లో అటవీ భూముల క్రమబద్ధీకరణ చట్టం 1980 నిబంధనలు పూర్తిగా విస్మరించారని, అటవీ చట్టాలను ఉల్లంఘించి కేటాయింపులు జరిపారని వచ్చిన మీడియా కథనాలను ఉప ముఖ్యమంత్రి పరిశీలించి అధికారులతో సమీక్షించారు. భూ కేటాయింపులు, సంబంధిత వివరాలు నివేదిక రూపంలో అందజేయాలని, కేటాయింపుల ప్రక్రియపై వివరాలు ఇవ్వాలని పవన్ కల్యాణ్ అధికారులను ఆదేశించారు. జగన్ ప్రభుత్వ హయాంలో కడప ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సమీపంలోని ఐటీ సెజ్ భూములను డీనోటిఫై చేయించి దానిలో 49.8 ఎకరాలను షిర్డిసాయి సంస్థకు రూ.42.48 కోట్లకు నామమాత్రపు ధరకు కట్టబెట్టారు. ఆ భూముల విలువ ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం రూ.150 కోట్ల వరకు ఉంటుందని అంచనా. ఈ భూముల్లో షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ సంస్థ శుచి అల్లాయ్స్ అండ్ కండక్టర్ టెక్నాలజీస్ ప్రైవేటు లిమిటెడ్ స్థాపించింది. అయితే విలువైన భూములను షిర్డిసాయి ఎలక్ట్రికల్స్‌కు అతి తక్కువ ధరకు కట్టబెట్టడంపై అభ్యంతరం వ్యక్తం చేస్తూ పులివెందులకు చెందిన న్యాయవాది టి. జయరామ్ సమాచార హక్కు చట్టం కింద అటవీ శాఖకు ఇటీవల దరఖాస్తు చేస్తూ వివరాలు కోరారు. దీంతో ఆ శాఖ వివరాలు అందించింది. షిర్డిసాయి ఎలక్ట్రికల్స్ కంపెనీ నిర్మించిన పరిశ్రమ ప్రాంతం శేషాచలం వన్యప్రాణి అభయారణ్యంగా పీసీసీఎఫ్ తన నివేదికలో పేర్కొంది. ఈ మేరకు జాతీయ హరిత ట్రైబ్యునల్ (ఎన్జీటీ)కి నివేదికను కూడా సమర్పించింది.

సదరు పరిశ్రమ తమ శాఖ పరిధిలోని భూములలో వన్య, అటవీ చట్టాలను ఉల్లంఘించి నిర్మాణాలు చేపట్టారని తాజాగా గుర్తించారు. అటవీశాఖ నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేసినట్లు గుర్తించిన అధికారులు సదరు సంస్థకు నోటీసులు జారీ చేశారు. ఈ విషయం మొత్తం మీడియాలో రావడంతో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పందించి విచారణకు ఆదేశించారు.

## లిక్కర్ స్కాం వెనక బిగ్ బాస్ ఎవరు ?

బిగ్ బాస్ అన్న పదానికి పొలిటికల్ డిక్షనరీలో చాలా పెద్ద అర్థమే ఉంది. పైగా అది ఎంతో స్ట్రాంగ్ వర్డ్ అని చెప్పాలి. సాధారణంగా పాలిటిక్స్ లో బాసులు ఉంటారు. బిగ్ బాసులు అంటే అది పాజిటివ్ కంటే నెగిటివ్ కామెంట్స్ నే ఎక్కువగా స్ప్రెడ్ చేస్తుంది. అపుడెపుడో ఉమ్మడి ఏపీలో ఒకసారి అసెంబ్లీలో నాటి నాయకుడు మైసూరారెడ్డి బిగ్ బాస్ అన్న పదం వాడినట్లుగా అంతా చెప్పుకున్నారు. అది ఎవరి మీద ఆయన వాడారో వారికి బాగా తగిలింది అని మీడియా రాసింది. అలా నాటి బిగ్ షాట్స్ భుజాలు తడుముకున్నారు. ఇపుడు ఇన్నేళ్ళ తరువాత ఏపీ రాజకీయాల్లో మరోసారి బిగ్ బాస్ అన్న పదం కనిపిస్తోంది. కొంతకాలంగా బిగ్ బాస్ చుట్టూనే పాలిటిక్స్ సాగుతోంది. అది కూడా లిక్కర్ స్కాం విషయంలో. వైసీపీ అయిదేళ్ళ పాలనలో లిక్కర్ స్కాం పెద్ద ఎత్తున సాగిందని, ఏకంగా మూడు వేల కోట్లకు పైగా స్కాం ఇందులో ఉందని ప్రచారం సాగుతోంది. డిజిటల్ పేమెంట్స్ కాకుండా నగదు చెల్లింపులు చేయడం అలాగే నాసి రకం మద్యాన్ని విక్రయించడం, అదే విధంగా కొత్త బ్రాండ్లను తీసుకుని రావడం ఇలా చాలానే లిక్కర్ విషయంలో ఉన్నాయని గత ప్రభుత్వం మీద కూటమి నేతలు అపుడు ఆరోపణలు పెద్ద ఎత్తున చేశారు. ఇపుడు చూస్తే అదే లిక్కర్ స్కాం అనడానికి ఆధారంగా మారుతోంది. ఇక ఏపీలో లిక్కర్ స్కాం విచారణ మెల్లగా మొదలై పీక్స్ కి చేరుకుంటోంది. నెమ్మదిగా బడా నాయకుల మీదనే దర్యాప్తు వెళ్తోంది. అరెస్టులు చూస్తే ఈ కేసులో చాలానే జరిగేట్టుగా ఉన్నాయని అంటున్నారు. ఈ నేపథ్యంలో ఎవరు అరెస్టు అవుతారు ఎవరు ముందు ఎవరు తరువాత అన్న చర్చ కూడా సాగుతోంది. దాంతో పాటుగా ఈ



కేసులో మూలవిరాట్టులు ఉన్నారని వారిని పట్టుకుని అరెస్ట్ చేయాలని కూడా కోరుతున్న వారు ఉన్నారు. మరి బిగ్ షాట్స్ ఎవరూ అన్న చర్చ ఒక వైపు ఉండగానే టీడీపీ సీనియర్ నేత మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లిక్కర్ స్కాంలో బిగ్ బాస్ ని అరెస్ట్ చేయాలంటూ కీలకమైన ప్రకటన చేసారు. లిక్కర్ స్కాంలో వారినీ వీరినీ కాదు బిగ్ బాస్ ని ముందు అరెస్ట్ చేసి జైలుకు పంపించాలని డిమాండ్ చేశారు. బిగ్ బాస్ దురాశ వల్లనే నాసిరకం మద్యం అమ్మకాలు జరిగాయని అన్నారు. అతి పెద్ద దోపిడీగా ఆయన అభివర్ణించారు. సీబీఐ ఈడీ రంగంలోకి దిగాలని ఆయన అంటున్నారు. పైగా ఇది మూడు వేల కోట్ల స్కాం కాదని ఏకంగా పదివేల కోట్ల స్కాం జరిగింది అని సోమిరెడ్డి తేల్చేశారు. సోమిరెడ్డి చాలా సీరియస్ ఆరోపణలే చేశారు. అవన్నీ ఇపుడు మంట పుట్టించేలా ఉన్నాయి. అసలే లిక్కర్ స్కాం మీద రాజకీయ రాద్ధాంతం రోజు రోజుకీ అధికం అవుతోంది. వైసీపీ నేతలలో గుబులు రేగుతోంది అని అంటున్నారు. అంతే కాదు ఈ స్కాం లో బడా వ్యక్తుల ప్రమేయం ఉందని చెబుతున్నారు. ఉన్నట్లుండి సోమిరెడ్డి బిగ్ బాస్ అని ఒక పెద్ద ఆరోపణ చేశారు. ఆ బిగ్ బాస్ ఎవరు అన్నదే చర్చగా ఉంది. సోమిరెడ్డి పేరు చెప్పలేదు. కానీ వేలు పెట్టి చూపుతున్నారు. ఆయన చెప్పిన పేరు ఎవరిదో అందరికీ చూచాయగా అర్థం అవుతోంది. కానీ ఆ పేరుని ఆయన చెప్పకుండానే ఎవరో అన్నది హింట్ ఇస్తున్నారు. సీబీఐ ఈడీలు చేయాల్సిన భారీ కుంభకోణం అంటున్నారు. మరి ఇన్ని చెప్పిన ఆయన బిగ్ బాస్ పేరు చెప్పడం మరచారా అనుకోవడానికి లేదు. వ్యూహాత్మకంగానే ఆయన అలా అంటున్నారు. ఇంతకీ బిగ్ బాస్ ఎవరు అంటే జవాబు అందరికీ ఇప్పటికే తెలిసిపోయిందా ఏమో.

# రాయపోల్ లో భక్త మార్కండేయ ప్రతిష్ట ఉత్సవాలు ప్రారంభం

సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్

నేటి నుంచి భక్త మార్కండేయ స్వామి ప్రతిష్ఠోత్సవాలు అంగరంగ వైభవంగా మూడు రోజులపాటు ఉత్సవాలు రాయపోల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని పద్మశాలి సంఘం సభ్యులు తెలిపారు. రాయపోల్ మండల కేంద్రంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మించిన శ్రీ భక్త మార్కండేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ ఉత్సవాలు సోమవారం నుంచి మూడు రోజులపాటు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. గ్రామంలో పద్మశాలి సంఘం సభ్యులు నూతనంగా ఆలయం నిర్మించారు. ఆలయాన్ని రంగురంగులతో అలంకరించి విద్యుత్ దీపాలతో ద్వేదీప్యమానంగా సర్వాంగ సుందరంగా ముస్తాబు చేశారు. ఉత్సవాలు మొదటి రోజైనా సోమవారం ఉదయం గణపతి పూజ,పుణ్యవచనం,ఋత్వికరణం, మాతృక పూజ, దేవత ఆహ్వానం,అఖండ దీపారాధన, వాస్తు యోగిని,నవగ్రహ క్షేత్రపాలక, అంకురారోపణ, సర్వతో భద్ర, మంటప పూజ,అగ్ని ప్రతిష్ట, జులాదివాసం, అవహిత దేవత పూజ, మంగళ హారతి, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. అదే రోజు సాయంత్రం ద్వారా తోరణ పూజ, నిత్య హెూమం, మూల మంత్ర హెూమం, పూర్ణాహుతి,శిరాధివాసం, బలిహరణ,ఆరగింపు,తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. రెండో రోజు మంగళవారం ఉదయం గణపతి పూజ,



అవహిత దేవతల పూజలు, హెూమాలు, మూల మంత్ర హవనం, రుద్ర సుక్త, లక్ష్మి సుక్త, మాన్య సూక్త, హవనములు, ప్రసాద సంస్కారం, దాబ్యాధివాసం, శయ్యాది వసం, పుష్పాది వాసం, అవహేత పూజ, మంగళ హారతి,మంత్రపుష్పం,తీర్థ ప్రసాదం తదితర కార్యక్రమాలు ఉంటాయని పేర్కొన్నారు. ఉత్సవాలను చివరి రోజైన బుధవారం ఉదయం గణపతి పూజ, స్థాపిత దేవత పూజలు,మూలమంత్ర అవణములు, గర్త సంస్కారంలు. 10:00 గంటలకు రోహిణ నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్కరాంశమున యంత్ర ప్రతిష్ట శ్రీ భక్త మార్కండేయ స్వామి మూర్తి ప్రతిష్ట



కార్యక్రమం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ప్రతి ప్రతిష్ట తర్వాత భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రతిష్ట మహెూత్సవాల ఉత్సవాలకు పురోహితులు వెంకటేశ్వర శర్మ, త్రివేణి వేణుగోపాల శర్మ,పార్వతీ ఆంజనేయ శర్మ తదితర పురోహితులు హాజరవుతున్నట్లు తెలిపారు. రాయపోల్ తో పాటు ఆ గ్రామాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి భక్త మార్కండేయ స్వామి ప్రతిష్ట మహెూత్సవాలను విజయవంతం చేయాలని గ్రామ పద్మశాలి సంఘం పిలుపునిచ్చింది. ఇప్పటికే గ్రామంలో ఆలయం వద్ద కన్నుల పండుగ పూజా కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. మార్కండేయ స్వామి ఉత్సవాల సందర్భంగా మండల కేంద్రంలో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

## రజతోత్సవ సభకు బయలుదేరిన బీఆర్ఎస్ శ్రేణులు

సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :



వరంగల్ లోని ఎలుకతుర్తిలో ఆదివారం జరిగిన బీఆర్ఎస్ రజతోత్సవ సభకు చేర్యాల మద్దూరు , కొమురవెల్లి దూలిమిట్ట మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాల నుండి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. ఇందులో భాగంగా చేర్యాల పట్టణంలోని తెలంగాణ తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి వాహనాలలో ర్యాలీగా బయలుదేరారు. అంతకుముందు పార్టీ కార్యాలయం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. తరలి వెళ్లిన వారిలో నాయకులు ముస్త్యాల బాల్ నర్సయ్య, అంకుగారి స్వరూపారాణి శ్రీధర్ రెడ్డి, నిమ్మ రాజీవ్ రెడ్డి, మంగోలు చంటి, తిరుపతి గౌడ్, తాడెం రంజిత కృష్ణమూర్తి, శివ గారి అంజయ్య, పుర్మా వెంకట్ రెడ్డి, సిద్ధి రాములు గౌడ్, ఇన్నారెడ్డి, రాచకొండ శీను, యాట బిక్షపతి, మానస గౌడ్, కందుకూరి సిద్ధి లింగం గుప్తా తదితరులు ఉన్నారు.

## వరంగల్ సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు



సిద్దిపేట టైమ్స్,తూప్రాన్ /మనోహరాబాద్

బిఆర్ఎస్ పార్టీ రజతోత్సవ బహిరంగ సభ కు మనోహరాబాద్ మండలం లో పరిధి లోని గ్రామాల నుండి బిఆర్ఎస్ శ్రేణులు వరంగల్ లో జరుగుతున్న సభకు పార్టీ ఆవిర్భావం సందర్భంగా బిఆర్ ఎస్ జెండా ఆవిష్కరించి వరంగల్ సభకు బయలుదేరి వెళ్లారు. మండలం లోని కుచారం తెలంగాణ తల్లి విగ్రహం కు పూల మాల వేసి జెండా ఆవిష్కరణ చేసి సభకు బయలుదేరారు.అదేవిదంగా కాళ్లకల్ మనోహరాబాద్,పర్కిబండ గౌతోజిగూడ తదితర గ్రామాలను బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు భారీగా తరలి వెళ్లారు.జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ హేమలతశేఖర్ గౌడ్,మాజీ ఎంపీపీ పురం రవి ముదిరాజ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లారు. మాజీ ఎంపీటీసీ లతా వెంకట్ గౌడ్,మాజీ సర్పంచ్ లు అర్జున్, వెంకటేశ్వర్లు,బిక్షపతి రేణుకుమార్, నాయకులు నరేష్ ముదిరాజ్, ఉదయ్ రంజన్ గౌడ్,రాహుల్ రెడ్డి,వెంకటేష్,నందు గౌడ్, తదితరులు పాల్గొన్నారు/



## పహల్గాం దాడికి నిరసనగా కొమరవెల్లి లో నిరసన



సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :

పహల్గాం లో జరిగిన ఉగ్ర దాడికి నిరసనగా కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవాలయ అర్చకులు, ఉద్యోగులు ఆదివారం ప్లకార్డులతో రాజ గోపురం ముందు మూడు గంటల పాటు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వాహణాధికారి అన్నపూర్ణ మాట్లాడుతూ ధర్మో రక్షతి రక్షితః ధర్మాన్ని కాపాడితే ఆ ధర్మమే మనల్ని కాపాడుతుందని ఉగ్రవాదులకు కొమురవెల్లి మల్లికార్జున స్వామి సద్బుద్ధిని కల్పించాలని కోరారు. దాడికి పాల్పడ్డ ఉగ్రవాదులకు తగిన శిక్ష విధించేందుకు భారత ప్రభుత్వం సంసిద్ధంగా ఉందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. భారతీయులందరూ ఏకతాటిపై ఉండి ఉగ్రవాదులపై కఠిన చర్యలు తీసుకోవడానికి కలసికట్టుగా ఉండాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ బుద్ధి శ్రీనివాస్, పర్యవేక్షకులు శ్రీరాములు, సురేందర్ రెడ్డి, ఆలయ ప్రధాన అర్చకుడు మహదేవుని మల్లికార్జున్, ఒగ్గు పూజార్ల సంఘం అధ్యక్షుడు బొద్దుల కనకయ్య, ఎలక్ట్రికల్ ఏఈ భాస్కరరావు, అన్ని విభాగాల ఉద్యోగులు అర్చక సిబ్బంది ఒగ్గు పూజలు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సిద్దిపేట టైమ్స్ చేర్యాల ప్రతినిధి :

మండలంలోని వీరన్నపేట గ్రామంలో 2002-2005 విద్యా సంవత్సరానికి సంబంధించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ గత స్మృతులను నెమరు వేసుకుంటూ వారి మధుర క్షణాలను గుర్తుకు తెచ్చుకున్నారు. జీవితంలో ఎదుర్కొనే పాఠాలను ముందుగా నేర్పి జీవితమనే ఒక అగ్నిపరీక్షకు ఉపాధ్యాయులు తమను సిద్ధము చేసి తమలో ధైర్యాన్ని నింపారని అన్నారు. అందుకు గురువులను సత్కరించి పాదాభివందనాలు చేశారు. ఈ కార్యక్రమంలో గురువులు, పూర్వ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## రైతులకు చలివేంద్రం ఏర్పాటు

**- సేవ చేయాలన్నదే నా లక్ష్యం**

**- కాపరబోయిన శ్రీనివాస్**

సిద్దిపేట టైమ్స్ , దుబ్బాక ప్రతినిధి



ప్రజలకు సేవ చేయాలన్నది నా లక్ష్యం అని కాపరబోయిన శ్రీనివాస్ అన్నారు. ఆదివారం రోజున రైతుల ప్రజల దాహార్తి తీర్చేందుకు తన సొంత డబ్బులతో దుబ్బాక మున్సిపాలిటీ పరిధిలోని లచ్చపేటలో ఐకెపి సెంటర్ వద్ద, మార్కెట్ వద్ద చలివేంద్రాన్ని మామిడాల రాజుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎంతో కొంత సంపాదించిన దాంట్లో ప్రజలకు ఖర్చుపెట్టి సేవ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న అన్నారు. అంతేకాకుండా వార్డులో అనేక సమస్యలు నెలకొన్నాయని వాడినీ త్వరగా ఉన్నది అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలన్నారు. లచ్చపేట వార్డులో ప్రతి గురువారం మార్కెట్ సంత జరుగుతుందని అలాగే నేడు పిఎసి ఆధ్వర్యంలో వడ్ల కొనుగోలు కేంద్రం నడుస్తుందని వారిని ఉద్దేశించి రైతుకు తాగునీరు అందించాలనే ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ముఖ్య అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో దాత్రిక విజయ్ కుమార్, రామచంద్రం , సోపాల కిష్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభకు తరలిన నేతలు..

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట



వరంగల్ లో జరగబోయే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు సిద్దిపేట నుంచి బారీగా నేతలు తరలివేల్లారు. ఈ సందర్భంగా సిద్దిపేట మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వేన్నమనేని కిషన్ రావు లు రంగధాంపల్లి అమరవీరుల స్తూపం వద్ద నివాళులు అర్పించి కార్యకర్తలతో కలిసి సభకు తరలి వేల్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకుందని అన్నారు. కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాదనకోసం చావు నోట్లో తలపెట్టి డిల్లీ మెడలు వంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారని అన్నారు. సాధించిన రాష్ట్రాన్ని అత్యఅద్భుతంగా పరిపాలించి కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించి బీడు బారిన భూములను గోదారి జలాలతో సస్యశామలం చేశారని స్పష్టం చేశారు. నేడు కాంగ్రేస్ పాలనతో రాష్ట్ర అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. మల్లి కేసీఆర్ రావాలని.. పరిపాలించాలని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ సందర్భంగా జు తెలంగాణ.. జై.. జై కేసీఆర్ నినాదాలు మారుమ్రోగాయి..

## బిఆర్ఎస్ భారీ జండా ఆవిష్కరణ..

### మాజీ ఎఎంసి చైర్మన్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట





బీఆర్ఎస్ రజతోత్సవాల సందర్భంగా సిద్దిపేటలో మాజీ ఎఎంసి చైర్మన్ మచ్చ వేణుగోపాల్ రెడ్డి ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి సిద్దిపేటలో ముస్తాబాద్ చౌరస్తా వద్ద భారీ బీఆర్ఎస్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎల్లు రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు వజీర్, సాయి గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## ఫార్మసిస్ట్ లు.. ఇక ఫార్మసీ ఆఫీసర్స్..

### ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం..

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట



వైద్య, ఆరోగ్య శాఖలో పనిచేస్తున్న ఫార్మసిస్టుల హెూదాను ప్రభుత్వం "ఫార్మసీ ఆఫీసర్ గా మార్చింది. ఈ మేరకు శని వారం ఉత్తర్వులు జారీ చేసింది. వైద్య, విద్య, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్, వైద్య విధాన పరి షత్లలో పనిచేస్తున్న ఫార్మసిస్టు గ్రేడ్-1 ఉద్యో గులను "ఫార్మసీ ఆఫీసర్స్", ఫార్మసీ సూపర్వైజర్లను చీఫ్ ఫార్మసీ ఆఫీసర్లుగా మార్చింది. దీనిపై తెలంగాణ రాష్ట్ర ఫార్మా సొసైటీ ఉపాధ్యక్షుడు పాల సందీప్ కుమార్ మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డికి , వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ కి, హెల్త్ సెక్రటరీ, హెల్త్ కమిషనర్, డైరెక్టర్ ఆఫ్ హెల్త్ కు కృతజ్ఞతలు తెలిపారు. దీనికి సహకరించిన. టి.జి.పి.ఏ అధ్యక్షుడు బత్తిని సుదర్శన్ గౌడ్ గారికి మరియు రాష్ట్ర యూనియన్ నాయకులకు , జిల్లా యూనియన్ నాయకులకు, ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఫార్మసిస్టులందరికి అభినందనలు తెలిపారు..

## చలో వరంగల్ కు బయలుదేరినా బి ఆర్ఎస్ నేతలు

సిద్దిపేట టైమ్స్ దౌల్తాబాద్

చలో వరంగల్ బీఆర్ఎస్ రజతోత్సవ వేడుకలు విజయవంతం చేయడానికి కార్యకర్తలు తండోపతండలుగా తరలి వెళ్లడం జరుగుతుందనిబీఆర్ఎస్ దౌల్తాబాద్ రహీముద్దీన్, రాయపోల్ మండల అధ్యక్షులు వెంకటేశ్వర శర్మ అన్నారు. ఆదివారం దౌల్తాబాద్ రాయపోల్ మండల కేంద్రాలలో 25 వ రజతోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ చేసి ఎల్కతుర్తి బయలుదేరే ముందు జెండా ఊపి బయలుదేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ, బీఆర్ఎస్ కుటుంబ సభ్యులకు, తెలంగాణ ఉద్యమకారులకు బీఆర్ఎస్ అభిమానులు అందరికీ బీఆర్ఎస్ 25 వార్షికోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మండల వ్యాప్తంగా అధిక సంఖ్యలో ఎల్కతుర్తి బహిరంగ సభకు తరలి వెళ్లడం జరుగుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ అన్నారు. బీఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీక అన్నారు. ఎల్కతుర్తిలో జరిగే బహిరంగ సభ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడింది. ఆదాయం మందగించిందన్నారు.కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీలు 420 అబద్ధపు




హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చారని, ఆ హామీలు మాత్రం అమలు చేయడం లేదన్నారు. కాంగ్రెస్ హామీలు అమలు చేసేవరకు ప్రజల పక్షాన పోరాడుతామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు స్వామి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను పాటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలి

సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట, ఏప్రిల్ 27:

కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను పాటించి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్ లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ మధ్య భారత దేశంలోని దండకారణ్యంలో ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపివేయాలన్నారు. ఆదివాసులపై జరుగుతున్న మరణ హెూమాన్ని దాడిని నిలిపివేసి మావోయిస్టులతో శాంతి చర్చలు జరపాలని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు డిమాండ్ చేశారు. గత నాలుగు రోజులుగా కర్రే గుట్టలో మావోయిస్టులు ఉన్నారు అనే సమాచారంతో కేంద్ర పారా మిలిటరీ బలగాలు వివిధ రాష్ట్రాల బలగాల ఆధ్వర్యంలో కొనసాగిస్తున్న బలగాలను నిలిపివేస్తూ వెంటనే వెనక్కి పంపాలన్నారు. తన దేశ పౌరుల పైన యుద్ధం చేయడం ప్రపంచంలో ఎక్కడా లేదని దేశ సరిహద్దుల్లో ఉండాల్సినటువంటి సైనికులు దండకారణ్యంలో ఆదివాసులపై యుద్ధం చేయడం అప్రజాస్వామీకం అన్నారు. మరొక ప్రక్క ప్రభుత్వంతో శాంతి చర్చలు జరపడానికి మేము సిద్ధంగా ఉన్నామని ఇప్పటికే మావోయిస్టులు ప్రకటించారు. కానీ ప్రభుత్వ వైపు నుంచి సానుకూలమైన స్పందన రాకపోవడం వెనుక కార్పొరేట్ శక్తులు,బహుళ జాతి కంపెనీలు ఉన్నాయన్నారు. ఈ దేశ సంపదను కాపాడుకోవడం కోసం ఆదివాసులకు మద్దతుగా ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరుతున్నాం. కేంద్ర ప్రభుత్వం కాల్పుల




విరమణను పాటించి శాంతి చర్చలు జరపాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాం.

ఇట్టి కార్యక్రమంలో టిపిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జి .సత్తయ్య, జిల్లా అధ్యక్షుడు జే నరసింహులు, పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు రాగుల భూపతి, ప్రధాన కార్యదర్శి జే శ్రీనివాస్, భాస్కర్ పిడిఎం జిల్లా అధ్యక్షులు దుర్గ రాములు, డిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు బాకీ చంద్ర భాను, చిల్లా నర్సింలు, బహుజన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ రోమాల బాబు, నర్సింలు ,ఆదివాసి హక్కుల పోరాట సమితి జిల్లా కన్వీనర్ కీసర ఎల్లం ,ఏఐఎఫ్టియు రాష్ట్ర నాయకుడు షాదుల్లా, పౌర హక్కుల సంఘం నాయకుడు నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించాలి

**- హరీశ్ రావు, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే**

**- బీఆర్ఎస్ వజ్రోత్సవ సభ ఖర్చులకు రూ.25వేల విరాళం అందించిన పీఏసీఎస్ చైర్మన్**



సిద్దిపేట టైమ్స్, నంగునూరు,

రాష్ట్ర ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తెచ్చేందుకు ప్రతి బీ ఆర్ ఎస్ కార్యకర్త కృషి చేయాలని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు సూచించారు. బీఆర్ఎస్ పార్టీ 25 సంవత్సరాల ఉత్సవాల కార్యక్రమాల ఖర్చు నిమిత్తం తన వంతుగా పాలమాకుల పీఏసీఎస్ చైర్మన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి రూ. 25,000ల విరాళం అందించారు. ఈ మేరకు ఆదివారం ఉదయం సిద్దిపేటలోని క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావును మర్యాదపూర్వకంగా కలిసి నగదు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ గత ఎన్నికలకు ముందు ఇచ్చిన ఒక్క హామీని కూడా సమర్థవంతంగా అమలు చేయలేదని చెప్పారు. ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా గత ప్రభుత్వంపై కాంగ్రెస్ నాయకులు అబద్ధపు ప్రచారాలకు దిగుతున్నారని ఆరోపించారు. పాలమాకుల ఎల్లంకి పి.ఎ.సి.ఎస్ చైర్మెన్ ఎల్లంకి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి కార్యకర్త బీఆర్ఎస్ పార్టీకి వెన్నంటి ఉండాలని కోరారు. భవిష్యత్ తరాలకు రాష్ట్రంలో బీఆర్ఎస్ పాలన ఎంతో అవసరం అని అన్నారు. బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావు నాయకత్వంలో పది సంవత్సరాలలో జరిగిన అభివృద్ధిని తలుచుకోవాలని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మండల స్థాయి బీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేసే వారిని గెలిపించుకొని సత్తా చూపాలని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు.హరీశ్ రావు నాయకత్వంలో సిద్దిపేటలో జరిగిన అభివృద్ధి పనులను గుర్తు చేసుకుని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నంగునూరు మండల ఇన్చార్జి గుండు భూపేష్, మండల శాఖ అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్, మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, సిద్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ (నంగునూరు)కమిటీ మాజీ చైర్మన్ ఎడ్ల సోమిరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు చెలికాని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ.







- బీఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీక.
- ప్రజలు ఎడ్లబండిపై, పాదయాత్రలు చేస్తూ రజతోత్సవ సభా వేదిక వద్దకు చేరుకుంటున్నారు.
- కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటుంది
- మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే. ఇక్కడి అభివృద్ధిని ఎవరు అడ్డుకోలేరు.
- మాజీ మంత్రి , సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట టైమ్స్ సిద్దిపేట టౌన్:**
బీఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీయని మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు అన్నారు. సిద్దిపేట లో పార్టీ జెండాను ఆవిష్కరించి నాయకులకు కార్యకర్తలకు బిఆర్ ఎస్ పార్టీ రజతోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈరోజు జరిగే బహిరంగ సభ కోసం ప్రజలు ఎదురుచూస్తున్నారు.రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడింది. ఆదాయం మందగించిందనీ చెప్పారు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటుందనీ అన్నారు. సిద్దిపేట అంటే ప్రభుత్వము ఓర్వలేని పరిస్థితి ఉందని అన్నారు కాంగ్రెస్ పార్టీ 420 హామీల అమలు కోసం ప్రశ్నిస్తూనే ఉంటామని చెప్పారు
మళ్లీ అధికారంలోకి వచ్చేది బి ఆర్ ఎస్ యే అని అన్నారు బీఆర్ఎస్ పార్టీ నేటితో 25వ వసంతంలో అడుగుపెడుతున్నదని చెప్పారు.

బీఆర్ఎస్ పార్టీ అంటే తెలంగాణ బానిస సంకెళ్లను తెంపి మనకు స్వేచ్ఛా స్వాతంత్రాన్ని సాధించిన పార్టీ అన్నారు సమైక్య పాలకుల అణచివేత నుండి స్వతంత్రం కల్పించిన పార్టీ బిఆర్ ఎస్ అన్నారు
సిద్దిపేటలో 24 ఏళ్ల క్రితం పుట్టిన ఈ పార్టీ, తెలంగాణ కోసం పోరాటం చేసిందని చెప్పారు చావు నోట్లో తలపెట్టి కేసీఆర్ గారు ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించారన్నారు తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాదు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను సంరక్షించింది మన పార్టీయని అన్నారు పదేండ్లు తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో నడిపి దేశానికి దిక్సూచిగా నిలిపింది బీఆర్ఎస్ పార్టీ అన్నారు బీఆర్ఎస్ పార్టీ లేకుండా తెలంగాణను ఊహించలేము. ఈ అభివృద్ధిని ఊహించలేము అన్నారు బీఆర్ఎస్ అంటే తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవ ప్రతీకయని చెప్పారు తెలంగాణ ఆత్మగౌరవాన్ని ప్రపంచం మొత్తానికి చాటి చెప్పింది గులాబీ జెండాయని, గులాబీ జెండా పుట్టినరోజును రాష్ట్రమంతా ఘనంగా జరుపుకుంటుంద అని చెప్పారు రాష్ట్ర ప్రజలందరికీ, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు, తెలంగాణ ఉద్యమకారులకు బీఆర్ఎస్ అభిమానులు అందరికీ హృదయపూర్వక బీఆర్ఎస్ పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నా మాది ఎప్పుడూ ప్రజల పక్షమే అన్నారు
అధికారంలో ఉన్నప్పుడు అనేక సంక్షేమ పథకాలను పేద ప్రజలకు అందించామని చెప్పారు 200 రూపాయల పెన్షన్ 2000 చేసింది బీఆర్ఎస్ పార్టీ అన్నారు ఆడపిల్లకు కళ్యాణ లక్ష్మి అందించింది బీఆర్ఎస్ పార్టీయని,
రైతులకు రైతు బీమా, రైతు బంధు వంటి పథకాలను అందించింది ,
ఇంటింటికి తాగునీరు, వ్యవసాయానికి సాగునీరు అందించింది బీఆర్ఎస్ పార్టీ అని అన్నారు..కాంగ్రెస్ పార్టీ 420 హామీల అమలు కోసం ప్రశ్నిస్తూనే ఉన్నామని చెప్పారు రుణమాఫీ ఎప్పుడు చేస్తావు, 15,000 రైతుబంధు ఎప్పుడు ఇస్తావు అని కాంగ్రెస్పై పోరాటం చేస్తూనే ఉన్నాం అన్నారు
మహిళలకు 2,500 ఇస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు దాని ఊసే ఎత్తలేదని చెప్పారు . 4,000 పెన్షన్ అసలే లేదు. కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసిందని అన్నారు బహిరంగ సభ కోసం ప్రజలు పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఎడ్లబండిపై, పాదయాత్రలు చేస్తూ సభా వేదిక వద్దకు చేరుకుంటున్నారు. కేసీఆర్ గారి మాటలు విందామనే ఆసక్తితో ఉన్నారని కాంగ్రెస్ ప్రభుత్వం సిద్దిపేట అభివృద్ధిని అడ్డుకుంటుంది. సిద్దిపటలో పెట్టిన వెటర్నరీ కాలేజ్ ను కొడంగల్ కు తరలించుకుపోయారు. శిల్పారామం పనులు పెండింగ్లో పెట్టారని ఎస్సీ గురుకుల పాఠశాలకు 30 కోట్లతో భవనం శాంక్షన్ చేస్తే దాన్ని కూడా ఎత్తుకుపోయారు. సిద్దిపేట అంటే ప్రభుత్వము ఓర్వలేని పరిస్థితి ఉందని అన్నారు మళ్లీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే. అప్పుడు జరిగే అభివృద్ధిని మీరు అడ్డుకోలేరని అన్నారు .
రాష్ట్రంలో అభివృద్ధి కుంటు పడింది. ఆదాయం మందగించింది. ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు . ప్రభుత్వంలో మంత్రుల మధ్య ఎమ్మెల్యేల మధ్య సఖ్యత లేదని విమర్శించారు .
గతి లేని శృతి లేని సంసారం ఈ కాంగ్రెస్ ప్రభుత్వనీదని అన్నారు అరిచేతిలో వైకుంఠం చూపించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కేసీఆర్ గారు ఇచ్చిన పథకాలను కూడా అమలు చేయలేకపోతోందని అన్నారు
ఎవరు అవునన్నా కాదన్నా వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే. మళ్లీ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేది బీఆర్ఎస్ పార్టీ మాత్రమేనని స్పష్టం చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ శ్రేణులు పాల్గొన్నారు.





# చలో ఎల్కతుర్తి చలో వరంగల్.

**సిద్దిపేట టైమ్స్ సంగారెడ్డి ప్రతినిధి:**
బిఆర్ఎస్ పార్టీ రథోత్సవ భారీ బహిరంగ సభ కార్యక్రమానికి సదాశివపేట మండలంలోని 29 గ్రామ పంచాయతీల నుండి సుమారు 40 బస్సుల్లో బయలుదేరిన సుమారు 1200 మంది బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు
పార్టీ అధిష్టానం పిలుపుమేరకు స్థానిక సంగారెడ్డి శాసనసభ్యులు గౌరవ శ్రీ చింత ప్రభాకర్ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని గ్రామాల నుండి 25 సంవత్సరాల రజతోత్సవ సభకు బయలుదేరామని మండల పార్టీ అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు పేర్కొన్నారు. ప్రభుత్వ వ్యతిరేక విధానాలు నచ్చక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు ఎప్పుడెప్పుడు మళ్ళీ బిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని ప్రజలందరూ ఎదురుచూస్తుందన్నారు పదేళ్ల కేసీఆర్ గారి పాలనలో అన్ని విధాలుగా ప్రజలకు అనేక రకాల మేలు జరిగిందన్నారు ఈ సభతో కాంగ్రెస్ బిజెపిలకు చెమటలు పట్టడం ఖాయమని అన్నారు
ఇట్టి కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆరిపోద్దిన్ మాజీ మార్కెట్ చైర్మన్ సుధీర్ రెడ్డి తాజా మాజీ ఎంపిటిసిలు అమరేంద్రరెడ్డి సత్యనారాయణ అల్లం లలిత రాములు మాధవరెడ్డి మన్య భాస్కర్ రవి సుధాకర్ తాజా మాజీ సర్పంచ్లు లక్ష్మారెడ్డి కళావుద్దీన్ నరేష్ గౌడ్ శ్రీహరి నల్లల కుమార్ నగేష్ సంగమేష్ మునిగే నవీన్ రమేష్ సిద్దన్న శ్రీనివాస్ శేఖర్ దాసు మాణిక్ శివకుమార్ అశోక్ జానీ మియాయా వీరయ్య సత్యం సురేష్ చోటుమియా వీరారెడ్డి ఇంకా తదితర నాయకులు తరలి వెళ్లిన వారిలో ఉన్నారు



## అమర వీరుల స్తుపానికి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరిష్ రావు

**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట**
రజతోత్సవ సభ కు వెళ్లే ముందు సిద్దిపేట రంగధంపల్లి గ్రామం వద్ద అమర వీరుల స్తుపానికి నివాళ్లు అర్పించిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరిష్ రావు, ఇతర ఎమ్మెల్యే లు ఉన్నారు.

## రంగధాంపల్లి చౌరస్తా వద్ద త్రాగునీరు



**సిద్దిపేట టైమ్స్, సిద్దిపేట**
వివిధ జిల్లాల నుంచి వరంగల్ సభకు వెళ్లే ప్రజలకు సిద్దిపేట రంగధాంపల్లి చౌరస్తా వద్ద త్రాగునీటిని అందిస్తున్న స్థానిక కౌన్సిలర్ వంగ రేణుక తిరుమల్ రెడ్డి ఇతర టిఆర్ఎస్ నాయకులు/

# భర్త కొలువులో భార్య...

- అనారోగ్యంతో విధులకు అటెండర్ గైర్హాజరు
- అతని స్థానంలో భార్య విధులు
- ప్రతీరోజు బయోమెట్రిక్ వేసివెళ్తున్న వైనం
- సుమారు ఆరు నెలలుగా సాగుతున్న తంతు
- జిల్లాలోని ఓ ప్రభుత్వ కళాశాలలో ఆలస్యంగా వెలుగులోకి
- ప్రిన్సిపల్ అండదండలు ఉన్నట్లు ఆరోపణలు

**సిద్దిపేట టైమ్స్,రాజన్న సిరిసిల్ల ప్రతినిధి:**
భర్త పేరిట కొలువు,కానీ నౌకరి చేసేది మాత్రం భార్య.ఇదీ ఓ ప్రభుత్వ కళాశాలలో సాగుతున్న తంతు.రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఓ ప్రభుత్వ కళాశాలలో అటెండర్ గా విధులు నిర్వహిస్తున్న ఓ వ్యక్తి అనారోగ్యం బారిన పడటంతో అతడికి బదులు అతని భార్య పని చేస్తోంది.సుమారు ఆరు నెలలుగా అతడు విధులకు గైర్హాజరు అవుతూ ప్రతిరోజూ ఉదయం,సాయంత్రం మాత్రం కళాశాలకు వచ్చి బయోమెట్రిక్ వేసివెళు న్నాడు.దీంతో ప్రతినెలా అతని పేరిట పూర్తి వేతనం జారీ అవుతుంది.ఈ విషయం కళాశాల మొత్తం గుప్పుముంటున్నా పట్టించుకునే పరిస్థితుల్లో ఎవరూ లేరని విమర్శలు వినిపిస్తున్నాయి.ఇందుకు ప్రిన్సిపల్ అండదండలు ఉండడమే కారణంగా చెప్పుకుంటున్నారు.

## ప్రిన్సిపల్ తీరుపై ఆరోపణలు...

అటెండర్ విధులకు గైర్హాజరు అవుతూ అతడికి బదులు అతని భార్య విధులకు హాజరవడం విమర్శలకు దారితీస్తోంది.అతడు అనారోగ్యం బారిన పడితే సిక్ లీవ్ పెట్టొచ్చు కదా అనే వాదనలు వినిపిస్తున్నాయి.సిక్ లీవ్ పెట్టకుండా ప్రతీరోజు ఉదయం సాయంత్రం బయోమెట్రిక్ వేసి వెళ్తూ నెలనెలా పూర్తి వేతనం అందుకోవడం వెనుక మతలాబు ఏంటన్న చర్చ జరుగుతోంది.వీటన్నిటికీ ప్రిన్సిపల్ అండదండలు ఉండటమే కారణమని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.అందుకే కిందిస్థాయి సిబ్బంది కూడా పట్టించుకోకుండా గుడ్డిగా వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.ఒకపక్క ఉద్యోగాల కోసం యువత అష్టకష్టాలు పడుతుంటే ఒకరికి బదులు మరొకరితో పనులు చేయిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న కళాశాల ప్రిన్సిపాల్ తీరుపై పలువురు దుమ్మెత్తిపోస్తున్నారు.ఇదొక్కటే కాకుండా కళాశాలలో పనిచేస్తున్న కొందరు లెక్చరర్ల తీరుపై విద్యార్థులు ప్రిన్సిపల్ దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి.ఇలా అన్ని విషయాల్లో ప్రిన్సిపల్ ఉదాసీనంగా వ్యవహరించడంతో కళాశాల అడ్మినిస్ట్రేషన్ గాడి తప్పుతోందని విమర్శలు వెలువెత్తుతున్నాయి.ఈ వ్యవహారంపై జిల్లా అధికారులు ఏవిధంగా స్పందిస్తారో? ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచిచూడాల్సిందే.



# ఎల్కతుర్తిలో గులాబీ ప్రభంజనం..

**బీఆర్ఎస్ రజతోత్సవ సభకు జనసునామీ**

**ఎంతనుకొన్నారో.. అంతకుమించి వచ్చారు**

**అంచనాకు మించి వచ్చిన యువత, మహిళలు**

**హెడ్‌కౌంట్ 8.5 లక్షలు ఉందన్న ఔట్‌లేయర్**

**డ్రోన్ విజువల్స్ సాయంతో లెక్కతేల్చిన ఏఐ**

**10 లక్షల కంటే ఎక్కువగా వచ్చారన్న 'గ్రోక్'**

**15 లక్షలు దాటారంటూ నెటిజన్ల కామెంట్స్**

హైదరాబాద్, ఏప్రిల్ 27

బీఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజల నుంచి ఊహించిన దానికంటే మించిన స్పందన వచ్చింది. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రసంగాన్ని ప్రత్యక్షంగా వినడానికి సభా ప్రాంగణానికి లక్షలాది మంది ప్రజలు పోటెత్తారు. సభలోని జనాల డ్రోన్ విజువల్స్ చూసి టీవీల ముందు కూర్చున్న ప్రతీఒక్కరూ ఆశ్చర్యానికి గురయ్యారు. 8 లక్షల మంది రావొచ్చని కొందరంటే, 10 లక్షల మంది వచ్చారని మరికొందరు, 15 లక్షల మంది దాటారని ఇంకొందరు ఎవరికి వారు లెక్కలేసుకొన్నారు. ఇదే విషయమై ఏఐ టూల్స్, చాట్‌బాట్‌లను ప్రశ్నిస్తే, బీఆర్ఎస్ సభకు తక్కువలో తక్కువ 8.5 లక్షల నుంచి 10 లక్షల మందివరకు వచ్చినట్టు తేల్చాయి.

**టెక్నికల్ లెక్కల ప్రకారం**

బీఆర్ఎస్ సభకు ఎంతమంది వచ్చారన్న విషయాన్ని సాంకేతికంగా తెలుసుకోవడానికి ఏఐ టూల్ ఔట్‌లేయర్ ఏఐను కొందరు నెటిజన్లు వినియోగించారు. సభలోని జనం డ్రోన్ వీడియోలు, ఫొటోలను అప్‌లోడ్ చేశారు. ప్రత్యేక సాఫ్ట్‌వేర్ టూల్ ద్వారా ఒక్కో మనిషిని (హెడ్ కౌంట్) గ్రీన్ మార్క్‌గా చేసుకొని లెక్కించడం మొదలుపెట్టిన ఔట్‌లేయర్.. ఆదివారం సాయంత్రం 6.50 గంటలకు సభాప్రాంగణంలో 8.5 లక్షల మంది ఉన్నట్టు తేల్చింది. డ్రోన్ విజువల్స్‌లో కవర్ అయిన ప్రాంతాన్ని బట్టి ఈ సంఖ్యను చెప్పింది. అప్పటికే సుమారు లక్షన్నర మంది ఇంకా సభాప్రాంగణానికి చేరుకోలేకపోయారని కేసీఆర్ తన ప్రసంగంలో చెప్పారు. ఇక సభకు హాజరైన జనం గురించి ఏఐ చాట్‌బాట్ 'గ్రోక్'ను ప్రశ్నించగా 10 లక్షల కంటే ఎక్కువ మంది వచ్చారని బదులిచ్చింది. సభతో పాటు, సభాప్రాంగణం బయట ఉన్నవారు, కాంగ్రెస్ సర్కారు అడ్డగింతతో ఎల్కతుర్తి దగ్గరి వరకు వచ్చి ఆగిపోయిన వారితో కలుపుకొంటే సభకు మొత్తంగా 15 లక్షల కంటే ఎక్కువ మందే వచ్చి ఉంటారని నెటిజన్లు పోస్టులు పెట్టారు. కాగా సభకు 10 లక్షల మందివరకు వస్తారని బీఆర్ఎస్ నేతలు, శ్రేణులు అంచనా వేసుకుంటే.. అంతకుమించి జనం తండోపతండాలుగా వచ్చారంటూ సోషల్‌మీడియాలో కామెంట్లు వెల్లువెత్తాయి.




# అప్పుడూ.. ఇప్పుడూ

# తెలంగాణకు విలన్ కాంగ్రెస్సే

## ఎల్కతుర్తిలో బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్






**వరంగల్/ఏప్రిల్ 27**

తెలంగాణను కాంగ్రెస్ ప్రభుత్వం పాలిస్తున్న తీరును చూస్తుంటే.. తనకు బాధ కలుగుతోందని బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావు అన్నారు. రాష్ట్రాన్ని కాంగ్రెస్ ఆగం చేస్తుంటే తన మనసు కాలుతోందని, దుఃఖం వస్తోందని తెలిపారు. తమ హయాంలో తెలంగాణలో భూముల ధరలు పెంచితే ఇప్పుడు దారుణంగా పడిపోయాయన్నారు. ఎక్కడ చూసినా కరెంటు కోతలే ఉన్నాయని, ప్రజలకు తాగునీరు, పంటలకు సాగునీరు అందడం లేదని, తెలంగాణ రైతాంగం మళ్లీ దోపిడీకి గురవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. తాము గుడిసెలు వేసుకున్న పేదలకు పట్టాలు ఇస్తే.. కాంగ్రెస్ ప్రభుత్వం హైడ్రా పేరుతో పేదల ఇళ్లను కూలగొడుతోందని మండిపడ్డారు. ఏడాదికి రూ.10 నుంచి రూ.15 వేల కోట్ల ఆదాయాన్ని తాము పెంచితే.. రాష్ట్రాన్ని దివాలా తీయిస్తున్నారని, అవివేకంతో నాశనం చేశారని ఆరోపించారు. పదేళ్లలో రాష్ట్రాన్ని తాము అద్భుతంగా తీర్చిదిద్దితే.. ఒక్క ఏడాదిలోనే పరిస్థితి అంతా తలకిందులైందని వ్యాఖ్యానించారు. 'కేసీఆర్ పక్కకు పోగానే ఇంత ఆగమైతదా?' అని ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ 11 ఏళ్లలో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదన్నారు. మావోయిస్టులను ఏరివేసేందుకంటూ చేపట్టిన 'ఆపరేషన్ కగార్'ను వెంటనే ఆపాలని, ప్రజాస్వామ్యానికి అవకాశమిస్తూ నక్సలైట్లతో చర్చలు జరపాలని అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సభలో కేసీఆర్ మాట్లాడారు. కాంగ్రెస్ పాలనపై తీవ్ర విమర్శలు చేశారు. తెలంగాణకు ఎప్పుడూ నంబర్‌వన్ విలన్ కాంగ్రెస్ పార్టీయేనని, మోసపూరితమైన హామీలతో అధికారంలోకి వచ్చి రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధిని దెబ్బతీసిందని అన్నారు.

"కన్నతల్లిని, జన్మభూమిని మించిన స్వర్గం ఏదీ లేదన్న శ్రీరామచంద్రుని స్ఫూర్తితో.. దిక్కుతోచని స్థితిలో, ఆత్మహత్యలకు ఆలవాలమై, వలసలకు నిలయమై, వలసవాదుల విషకౌగిలిలో చిక్కి నలిగిపోతున్న తెలంగాణ రాష్ట్రాన్ని విముక్తి చేయాలని, స్వరాష్ట్రం సాధించాలని నేను ఒక్కడిగా బయలుదేరిన. తెలంగాణ ఉద్యమానికి శ్రీకారం చుట్టిన. 25 ఏళ్ల క్రితం ఈ గులాబీ జెండా ఎగిరింది. ఈ జెండాను ఎందరో అవమానపరిచారు. అవహేళన చేశారు. అనేక త్యాగాలతో, ఆత్మ బలిదానాలతో ఎగిరిన జెండా... ఉద్యమ తరంగమై ఎగిసిపడింది. ఒకదశలో బరిగీసి.. బిడ్డా నా తెలంగాణను అక్కడ పెట్టు అని నిలబడినం. తద్వారా తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నాం. ప్రజలు దీవిస్తే పదేళ్ల పాటు ధగధగలాడే తెలంగాణను తయారుచేసినం. 25 ఏండ్ల సుదీర్ఘ చరిత్రతో ఈ వరంగల్ గడ్డమీద రజతోత్సవ సభను జరుపుకొంటున్నాం" అని కేసీఆర్ అన్నారు. 60 ఏండ్ల సమైక్య పాలనలో తెలంగాణ.. వేదనకు, దుఃఖం, హింస, అణవేతకు గురైందని, ఆనాడు కాంగ్రెస్, టీడీపీలో ఉన్న ఇక్కడి నేతలు.. పదవుల కోసం పెదవులు మూసుకున్నారే తప్ప.. ఏనాడూ నోరు తెరిచి మాట్లాడలేదని, గులాబీ జెండా ఎగిరేదాకా సోయిని ప్రదర్శించలేదని ధ్వజమెత్తారు. చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో శాసనసభలో.. తెలంగాణ పదాన్ని నిషేదించారని తెలిపారు. ఆనాడైనా, ఈనాడైనా తెలంగాణకు విలన్ నెంబర్‌వన్ కాంగ్రెస్ పార్టీయేనని కేసీఆర్ అన్నారు. "తెలంగాణ హైదరాబాద్ రాష్ట్రంలో ఉన్నప్పుడు బలవంతంగా ఆంధ్రాలో విలీనం చేసింది కాంగ్రెస్ పార్టీ.. జవహర్‌లాల్ నెహ్రూ ప్రభుత్వం. 1969లో ఉద్యమం వస్తే.. 400 మంది తెలంగాణ బిడ్డల్ని పిట్టల్లా కాల్చి చంపింది ఆనాడు ఉన్న ఇందిరాగాంధీ ప్రభుత్వం. మళ్లీ 2001 నుంచి మనం విజృంభిస్తే మళ్లీ ఇదే కాంగ్రెస్ పార్టీ 14 ఏళ్లు ఏడిపించింది. నా నిరాహార దీక్ష, ప్రజల భయంకరమైన పోరాటం కారణంగా రాజకీయ అవసరాల కోసం ఇష్టం లేకపోయినా తెలంగాణ ఇచ్చింది" అని కేసీఆర్ వివరించారు.

### అధికారాన్ని బాధ్యతగా తీసుకున్నాం..

ప్రజలిచ్చిన అధికారాన్ని పదవులు అనుభవించడానికి కాకుండా.. బాధ్యతగా తీసుకున్నామని కేసీఆర్ అన్నారు. ఎక్కడున్న తెలంగాణను ఎక్కడికి తీసుకెళ్లామో ప్రజలకు తెలుసునని, అనేక రంగాల్లో అవార్డులు వచ్చాయని, అద్భుతాలు సృష్టించామని తెలిపారు. అబద్ధాలు చెప్పడంలో కాంగ్రెసను మించినోడు లేడని, ఇక్కడున్నోళ్లు చాలరన్నట్లుగా డూప్లికేట్ గాంధీలు ఢిల్లీ నుంచి దిగివచ్చి చప్పట్లు కొట్టి డ్యాన్సులు చేశారని విమర్శించారు. రైతుబంధు, పింఛన్లు పెంచుతామని మోసం చేశారని, ఆడపిల్లలు స్కూటీలు, విద్యార్థులకు రూ.5 లక్షల బ్యాంకు గ్యారెంటీ కార్డులు, కల్యాణలక్ష్మికి అదనంగా తులం బంగారం, పంటలకు రూ.500 బోనస్, రూ.2 లక్షల రుణమాఫీ.. ఇలా 420 హామీలు ఇచ్చి ఎగ్గొట్టారని మండిపడ్డారు. ఉచిత బస్సు పథకం పెడితే.. మహిళలు జుట్లు పట్టుకొని కొట్టుకునేందుకే ఉపయోగపడుతోందన్నారు. కాంగ్రెస్ నేతలు తమపై అడ్డగోలుగా విమర్శలు చేస్తున్నారని కేసీఆర్ మండిపడ్డారు. "మా అంత సిపాయిలు లేరని చెబితే.. జనం నమ్మిండ్లు, బోల్తా పడ్డరు. గల్లంతైండ్లు. ప్రజలను దగాచేసి, మంచిగున్న తెలంగాణను ఆగం చేసిండ్లు" అని ధ్వజమెత్తారు. పేదలన్నాక ఎక్కడో ఒకచోట గుడిసెలు వేసుకుంటారని, చిన్నగా ఇళ్లు కట్టుకుంటారని కేసీఆర్ అన్నారు. అలాంటి వారిని గుర్తించి తాము లక్షలాది ఇంటి పట్టాలు ఇస్తే ఇపుడు హైడ్రా పేరుతో పేదల ఇళ్లు కూలగొట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలోనే తెలంగాణను నంబర్‌వన్ స్థాయికి తాము తీసుకెళితే.. ఇప్పుడు 14వ స్థానానికి దిగజార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తగా వచ్చిన వారికి సమయం ఇవ్వాలనే తాను ఇన్నాళ్లూ మాట్లాడలేదని, ఇక అడగాల్సిన సమయం వచ్చిందని అన్నారు. భూముల అమ్మకం తప్పు కాదని, ప్రజలకు మేలు చేసేందుకు అమ్మవచ్చునని, కానీ.. ఏది అమ్మాలో, ఏది అమ్మకూడదు అనే విచక్షణ ఉండాలని కేసీఆర్ హితవు పలికారు. యూనివర్సిటీ భూములను ఎలా అమ్మేస్తారని మండిపడ్డారు. మంచి పథకాలను ఏ నాయకుడు పెట్టినా కొనసాగించాలని, కేసీఆర్ కిట్‌ను ఎందుకు బంద్ చేశారని ప్రశ్నించారు.

# ఫార్మా బాధిత రైతులపై కేసులు

**కోర్టు ఉత్తర్వులను పాటించాలన్నందుకు పోలీసుల దౌర్జన్యం**

**తాటిపర్తి, మేడిపల్లి రైతులపై కేసు నమోదు**



రంగారెడ్డి, ఏప్రిల్ 27

ఫార్మా భూముల్లో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టవద్దని కోర్టు స్టే ఆర్డర్ ఉన్నా సర్వే చేపట్టేందుకు వచ్చిన అధికారులను అడ్డుకున్న రైతులపై గ్రీన్‌ఫార్మాసిటీ పోలీసులు కేసులు నమోదు చేశారు. కొన్ని రోజులుగా ఫార్మాసిటీ భూముల రీ సర్వేతోపాటు కంచె ఏర్పాటు పనులను టీజీఐఐసీ, రెవెన్యూ అధికారులు పోలీసుల నిర్బంధం మధ్య చేపడుతున్నారు. తాటిపర్తిలోని 114 సర్వే నంబర్‌లో సర్వేచేసి ఫెన్సింగ్ వేసేందుకు వచ్చిన అధికారులను కోర్టు స్టే ఉన్నందున సర్వే పనులు చేపట్టవద్దనందుకు సంగెం భిక్షపతి, సంగెం శ్రీనాథ్, సంగెం ఆండాళ్‌పై గ్రీన్‌ఫార్మా ఎస్సైతో స్టేట్‌మెంట్ తీసుకుని సుమోటోగా కేసు నమోదుచేశారు. మేడిపల్లికి చెందిన సర్వే నంబర్ 65లో కూడా సర్వేచేసి కంచె వేసేందుకు వచ్చిన అధికారులను ఆ భూమికి సంబంధించిన గడ్డం మహేశ్, గడ్డం సుందరయ్య అడ్డుకున్నారన్న అభియోగంపై వారిపై కూడా కేసులు నమోదుచేశారు. కోర్టు స్టే ఉన్నప్పటికి తమ భూముల్లోకి అక్రమంగా ప్రవేశించటమే కాకుండా ప్రశ్నించిన తమపై కేసులు నమోదు చేయడంపై రైతులు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. వెంటనే కేసులు ఉపసంహరించుకోవాలని కోరారు.